ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 01 సంచిక -327 పేజీలు - 08 వెల - 06/-
ఆదివారం 2 మార్చి 2025



# కలసికట్టుగా పని చేద్దాం...

పిఠాపురం సభపైనే యావత్ దేశం చూపు

- ఆవిర్భావ సభను విజయవంతం చేద్దాం
- నోరుందని ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదు.
- అలా మాట్లాడినందుకే ఒక వ్యక్తి జైల్లో కూర్చొని లబోదిబోమంటున్నాడు
- యావత్ దేశం చూపు పిఠాపురం సభపై ఉంది: నాదెండ్ల మనోహర్
- ఈ నెల 14న పిఠాపురం జనసేన పార్టీ ఆవిర్భావ సభ
- ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న జనసేన పార్టీ హైకమాండ్
- జనసేన ఆవిర్భావ సభ కమిటీలతో సమావేశమైన పీఏసీ చైర్మన్ నాదెండ్ల

పిఠాపురం వేదికగా ఈ నెల 14న జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేసే బాధ్యత ప్రతి ఒక్క జనసేన నాయకుడు, జన సైనికుడు, వీరమహిళ తీసుకోవాలని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు.

2లో



## వ్యవసాయం , గ్రామీణ శ్రేయస్సుపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెబినార్ కార్యక్రమం



3లో

## మున్సిపాల్టీల నిధులు ఆయా మున్సిపాల్టీల అభివృద్ధికే



2లో

- మున్సిపాలిటీలకు మంత్రి నారాయణ గుడ్ న్యూస్
- ఈ ఏప్రియల్ నుంచి మున్సిపాల్టీల నిధులు ఆయా మున్సిపాల్టీల అభివృద్ధికేనన్న మంత్రి
- అమరావతి నిర్మాణం కోసం ప్రజలపై ఒక్క రూపాయి కూడా భారం వేసేది లేదని వెల్లడి
- మార్చి 10 తర్వాత అమరావతి నిర్మాణ పనులు

## ఆశా వర్కర్లపై ఏపీ ప్రభుత్వం వరాలజల్లు

- ఆశా వర్కర్ల గరిష్ఠ వయోపరిమితిని 62 ఏళ్లకు పెంపు
- ఆశా కార్యకర్తలందరికీ గ్రాట్యుటీ చెల్లింపు
- ఈ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయిం
- ఇకపై మొదటి 2 ప్రసవాలకు 180 రోజులు వేతనంతో కూడిన సెలవులు



2లో

# పేదల జీవితాల్లో వెలుగు రావాలి

చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరులో సీఎం చంద్రబాబు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ

- అడవి పందుల్లా తిన్నంత తిని నాశనం చేశారు
- పేదల సేవలో కార్యక్రమంలో చంద్రబాబు ప్రసంగం
- మే నెలలో తల్లికి వందనం అమలు చేస్తామని వెల్లడి
- జూన్ నాటికి డీఎస్సీ పూర్తి చేస్తామని స్పష్టీకరణ

**చిత్తూరు మార్చి 01 (రిపబ్లిక్ న్యూస్):** బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇచ్చామని , రాష్ట్ర ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వ పాలన సాగుతోందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఏ ఒక్కరి ముఖాల్లో చిరునవ్వు లేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అందరూ సంతోషంగా ఉన్నారని అన్నారు. మిగతాది 2లో...



## పోసానికి అన్ని వైద్య పరీక్షలు చేయించాం... ఆయన డ్రామా ఆడారు : రైల్వేకోడూరు రూరల్ సీఐ

- పోసానికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవన్న సీఐ వెంకటేశ్వర్లు
- ఆరోగ్య సమస్యలు లేవని కడప రిమ్స్ వైద్యులు ధ్రువీకరించినట్లు వెల్లడి
- పోసాని పూర్తి ఫిట్‌గా ఉన్నాడన్న సీఐ వెంకటేశ్వర్లు



2లో

## వలసలు లేకుండా చూడాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- మంత్రాలయం రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న మంత్రి లోకేశ్...
- కర్నూలు జిల్లాలో మంత్రి నారా లోకేశ్ పర్యటన
- రాఘవేంద్రస్వామి గురువైభవోత్సవాలకు హాజరు
- ఎంతో ఆనందంగా ఉందని వెల్లడి





2లో

## తగ్గిన జెలెన్‌స్కీ

- అమెరికాతో ఖనిజ ఒప్పందానికిఓకే
- ట్రంప్‌తో వాగ్వాదం తరువాతమనసు మార్చుకున్న ఉక్రెయిన్అధ్యక్షుడు
- రష్యాతో కాల్పుల విరమణతమకు ప్రమాదకరమన్న జెలెన్‌స్కీ
- ఐరోపా దేశాల సంఘీభావం ఉక్రెయిన్‌కు చెంపపెట్టు : రష్యా



2లో

# కలసికట్టుగా పని చేద్దాం...

**అమరావతి మార్చి 01 (రిపబ్లిక్ న్యూస్):**
పిఠాపురం వేదికగా ఈ నెల 14న జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేసే బాధ్యత ప్రతి ఒక్క జనసేన నాయకుడు, జన సైనికుడు, వీరమహిళ తీసుకోవాలని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గారు పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో వంద శాతం స్ట్రైక్ రేట్ తో దిగ్విజయం సాధించిన అనంతరం జరుగుతున్న తొలి ఆవిర్భావ సభ కావడంతో యావత్ దేశం చూపు పిఠాపురం సభపై ఉందని, సభను జయప్రదం చేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. హెూలీ పండగ నాడు నిర్వహిస్తోన్న ఈ సభను పండగ వాతావరణంలో జరుపుకొందామని చెప్పారు. సభ జరిగిన తీరు చూసిన ప్రజలు రాష్ట్ర భవిష్యత్తు జనసేనే అనుకునేట్టుగా మనందరం కలిసి పని చేద్దామని అన్నారు. సభ నిర్వహణ కోసం వేసిన 14 కమిటీలు... సభను విజయవంతం చేయడమే లక్ష్యంగా పని చేయాలని, ప్రతి కమిటీ మరో కమిటీతో సమన్వయం చేసుకుంటూ సభను జయప్రదం చేయాలని సూచించారు. ఈ నెల 8వ తేదీన కాకినాడలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆవిర్భావ సభ నిర్వహణ కోసం నియమించిన కమిటీలతో నాదెండ్ల మనోహర్ నేడు కాకినాడలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు 2014లో జనసేన పార్టీని స్థాపించారు. పార్టీ స్థాపించినప్పుడు నుంచి ఎన్నో కష్టనష్టాలు, ఆటుపోటులను తట్టుకొని పార్టీని తన సొంత రెక్కల కష్టంతో ముందుకు నడిపారు. ఇన్నేళ్ల పార్టీ ప్రస్థానంలో ఎనాడూ కూడా రాజకీయ లబ్ధి కోసం ఆయన పని చేయలేదు. మానవత్వం, నిజాయతీతో కూడిన విలువైన ప్రయాణం మాత్రమే చేశారు. దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీకి సాధ్యం కాని విధంగా వంద శాతం స్ట్రైక్ రేట్ తో ఈ రోజు మనం విజయం సాధించాం. పోటీ చేసిన 21 శాసనసభ స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాలను గెలుచుకున్నాం" అని వివరించారు.

**రాష్ట్ర రాజకీయాల్లో అదే టర్నింగ్ పాయింట్**

పొత్తు నిలబెట్టడానికి ఆయన ఎన్నో త్యాగాలు చేశారు. బీజేపీ కోసం తన సీట్లను త్యాగం చేశారు. చంద్రబాబు నాయుడు గారిని అక్రమంగా అరెస్ట్ ను నిరసిస్తూ పరామర్శించడానికి వస్తుంటే ఆయన విమానం టేకాఫ్ కాకుండా చేశారు. రోడ్డు మార్గంలో వస్తే బోర్డర్ లో పోలీసులు అడ్డుకున్నారు. జోరు వానలో జన సైనికులు, వీర మహిళలు ఆయనకు ఎంత అండగా నిలబడ్డారో ఆనాడు మనం చూశాం. రాష్ట్ర రాజకీయాల్లో అదే టర్నింగ్ పాయింట్. అది ఎవరూ మరిచిపోకూడదు. చంద్రబాబు గారిని పరామర్శించిన అనంతరం పొత్తుపై ప్రకటన చేశారు. బీజేపీని ఒప్పించి కూటమి కట్టడానికి కారకుడయ్యారు. ఆయన ఎటువంటి నిర్ణయం తీసుకున్నా మనందరం ఆయన వెనుక నడవాలి.

**ఎవరికి ఎప్పుడు ఏం చేయాలో ఆయనకు తెలుసు**

రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇగోలు పక్కన పెట్టి మనందరం కలిసి పనిచేయాలి. చిన్న చిన్న అభిప్రాయభేదాలు ఉంటే మనం మాట్లాడుకుంటే సమసిపోతాయి. కూటమిలో ఉన్న మూడు పార్టీలు సమానమే. ఒకరు ఎక్కువ... ఇంకొకరు తక్కువ కాదు. అందరం కలిసికట్టుగా పనిచేస్తేనే ఇంతటి ఘన విజయం సాధ్యమైంది. మరో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉండాలని అసెంబ్లీ సాక్షిగా పవన్ కళ్యాణ్ గారు మాట్లాడారు. ఆయన తన భవిష్యత్తు గురించి ఆలోచించకుండా రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆలోచించి నిర్ణయం తీసుకున్నారు. రాజకీయంగా మనందరికీ ఆకాంక్షలు ఉంటాయి. చిన్న చిన్న పదవులు ఆశిస్తాం. అధ్యక్షులు దృష్టిలో అన్ని ఉన్నాయి. ఎవరికి ఎప్పుడు ఏం చేయాలో ఆయనకు బాగా తెలుసు.

# వలసలు లేకుండా చూడాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**మంత్రాలయం రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న మంత్రి లోకేశ్...**

**కర్నూలు ప్రతినిధి మార్చి 01(రిపబ్లిక్ న్యూస్)**
ఏపీ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కర్నూలు జిల్లాలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం విచ్చేశారు. ఇక్కడి రాఘవేంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. అంతకుముందు, స్థానికంగా ఉన్న మాంచాలమ్మ అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.



రాఘవేంద్రస్వామి గురువైభవోత్సవాల్లో పాల్గొనడంపై లోకేశ్ స్పందించారు. మంత్రాలయంలో గురువైభవోత్సవాల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. రాయలసీమలో వలసలు లేకుండా చూడాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు.



కాగా, మంత్రాలయం పర్యటన సందర్భంగా స్వామివారి పట్టాభిషేక మహెూత్సవం అనంతరం ఆలయంలో జరిగిన రథోత్సవంలోనూ నారా లోకేశ్ పాల్గొన్నారు. స్వయంగా రథాన్ని లాగారు. ఆలయ ప్రాంగణంలో కొత్తగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ను ప్రారంభించారు.

# ఆశా వర్కర్లపై ఏపీ ప్రభుత్వం వరాలజల్లు

**ఆశా వర్కర్ల గరిష్ఠ వయోపరిమితిని 62 ఏళ్లకు పెంపు**

**ఆశా కార్యకర్తలందరికీ గ్రాట్యుటీ చెల్లింపు**

**ఈ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయిం**

**ఇకపై మొదటి 2 ప్రసవాలకు 180 రోజులు వేతనంతో కూడిన సెలవులు**

**అమరావతి మార్చి 01 (రిపబ్లిక్ న్యూస్):**
ఏపీలోని కూటమి ప్రభుత్వం ఆశా వర్కర్లపై వరాల జల్లు కురిపించింది. ఆశా వర్కర్ల గరిష్ఠ వయోపరిమితిని 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అలాగే ఆశా వర్కర్లందరికీ ప్రయోజనం చేకూరేలా గ్రాట్యుటీ చెల్లించాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించారు.
అంతేగాక మొదటి 2 ప్రసవాలకు ఇకపై 180 రోజులు వేతనంతో కూడిన సెలవులు కూడా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. వీటికి సంబంధించిన ఉత్తర్వులు త్వరలోనే వెలువడనున్నాయి.
కాగా, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా దాదాపు 42,752 మంది ఆశా కార్యకర్తలు ఉన్నారు. వీరిలో గ్రామాల్లో 37,017 మంది ఉంటే... పట్టణాల్లో 5,735 మంది ఉన్నారు. ప్రస్తుతం వారికి నెల జీతం కింద రూ. 10 వేలు అందుతోంది. ఇక సర్వీసు ముగింపులో గ్రాట్యుటీ కింద రూ. 1.5 లక్షలు అందే అవకాశం ఉంది.

# పేదల జీవితాల్లో వెలుగు రావాలి

**(మొదటి పేజి తరువాయి)**
చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరులో పింఛన్ల పంపిణీలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా వేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాల అమలుపై స్పష్టత ఇచ్చారు. సూపర్ సిక్స్ తో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతామని అన్నారు.
"పేదల జీవితాల్లో వెలుగు రావాలి. వారు ఆనందంగా ఉంటే చూడాలన్నదే నా కోరిక. గత ప్రభుత్వ పాలన చూశాం . రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. అడవి పందుల్లా తిన్నంత తిని నాశనం చేసి పోయారు. ఒక్కో అడుగు ముందుకు వేస్తున్నాం, అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తున్నాం. గత ప్రభుత్వం పెట్టిన రూ. 24 వేల కోట్ల బకాయిలు తీర్చాం. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం లక్ష్యంగా రూ. 3 లక్షల కోట్లతో బడ్జెట్ తెచ్చాం.
ఈ ఏడాది జూన్ నాటికి డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి పోస్టింగులు ఇస్తాం. మే నెలలో తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎందరు పిల్లలు ఉంటే అందరికి రూ.15 వేలు జమ చేస్తాం. అన్నదాత సుఖీభవ కింద అర్హులైన ప్రతి రైతుకూ ఏటా రూ. 20 వేలు ఇస్తాం. మత్స్యకారులకు రూ. 20 వేలు ఆర్థిక సాయం అందిస్తాం. రూ. 5 కే అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నాం. ఇప్పటికే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం" అని వెల్లడించారు.
పీ4తో పేదరిక నిర్మూలన
పేదరిక నిర్మూలన లక్ష్యంగా ఈనెల 30వ తేదీ ఉగాది నుంచి పీ4కు శ్రీకారం చుట్టబోతోన్నాం. పేదరిక నిర్మూలన విషయంలో ప్రజల అభిప్రాయాలు, ఆలోచనలను తీసుకుని %ా%4 విధానాన్ని అమలు చేస్తాం. ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది... అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతను ఇవ్వడం ద్వారా పేదలకు ఆర్థికంగా బలోపేతం చేయవచ్చు. వైసీపీ తప్పుడు విధానాలతో రాష్ట్రాన్ని దోచుకుతింటే ఎన్డీఏ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రతి ఒక్క రూపాయి పేదలకు ఖర్చు చేస్తోంది. నేను చెత్త నుంచి సంపద తయారుచేస్తే గత పాలకులు చెత్త మీద పన్ను వేశారే కానీ ఇంటి ముందు చెత్త తీయలేదు. గత ఐదేళ్లలో ఒక్క గ్రామంలోనూ సిమెంటు రోడ్డు వేయలేదు. గోకులాలూ నేను కట్టించినవే. 9 నెలల్లో 20 వేల కిలోమీటర్లు రోడ్ల మరమ్మతులు చేసి గుంతలు పూడ్చాం. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ ఇల్లు, మంచినీటి కుళాయి, మరుగుదొడ్లు, కరెంటు , దీపం కింద గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలన్నదే నా లక్ష్యం. కేంద్ర నిధులనూ ఇతర అవసరాలకు మళ్లించిన వారి విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలి. ప్రజలను నేను కోరేది ఒక్కటే. ఏ పార్టీ వల్ల లాభమో ప్రజలు ఆలోచించాలి. కులం, మతం, ప్రాంతాల వారీగా విభజించే వారితో రాష్ట్రానికి చేటు తప్పించి ఉపయోగం లేదు.ఏపీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. మధ్యాహ్నం 12 గంటలకే 87.96 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తయింది. రూ.2,397 కోట్ల మేర లబ్ధిదారులకు పెన్షన్ సొమ్ము పంపిణీ చేశారు. సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందిస్తున్నారు. జియో ట్యాగ్ విధానం ద్వారా పెన్షన్ పంపిణీని అధికారులు పర్యవేక్షిస్తున్నారు.
ఇక, ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. బీసీ, ఎస్సీ కాలనీలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పెన్షన్లు అందజేశారు. లబ్ధిదారుల కుటుంబ బాగోగులు అడిగి తెలుసుకున్నారు.
ఓ కల్లు గీత కార్మికుడి కుటుంబ పరిస్థితి చూసి చలించిపోయిన సీఎం చంద్రబాబు... అతడి ఇద్దరు మనవరాళ్లకు రూ.2 లక్షల చొప్పున ఫిక్స్ డ్ డిపాజిట్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ ఇద్దరు ఆడపిల్లలను వెల్ఫేర్ స్కూల్లో చేర్చాలని, ఆ కల్లు గీత కార్మికుడి కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. వాత్సల్య పథకం కింద ఒక్కొక్కరికి ప్రతి నెలా రూ.4 వేలు చొప్పున ఇద్దరు ఆడపిల్లలకు మొత్తం రూ.8 వేలు... 18 సంవత్సరాలు నిండే వరకు వారికి అందించేలా ఆదేశాలు జారీ చేశారు. తన పర్యటనలో భాగంగా, గంగాధర నెల్లూరులో స్థానికులను పలకరించిన చంద్రబాబు వారితో సెల్ఫీ దిగారు.

# పోసానికి అన్ని వైద్య పరీక్షలు చేయించాం...

## ఆయన డ్రామా ఆడారు: రైల్వేకోడూరు రూరల్ సీఐ

**అమరావతి మార్చి 01 (రిపబ్లిక్ న్యూస్):**
ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణమురళికి అన్ని వైద్య పరీక్షలు చేయించామని, ఆయనకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవని రైల్వే కోడూరు రూరల్ సీఐ వెంకటేశ్వర్లు వెల్లడించారు. అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్ జైలులో ఉన్న పోసాని స్వల్ప అస్వస్థతకు గురి కావడంతో ఆయనను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పోసాని ఆరోగ్యంపై సీఐ వెంకటేశ్వర్లు మీడియాతో మాట్లాడుతూ, కడుపు నొప్పి అని పోసాని కృష్ణమురళి డ్రామా ఆడారని తెలిపారు. పోసానికి అన్ని పరీక్షలు చేయిస్తే ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి, కడప రిమ్స్ వైద్యులు ధృవీకరించారని తెలిపారు.పోసాని కృష్ణమురళిని మొన్న రాత్రి అరెస్ట్ చేసి, రాజంపేట సబ్ జైలుకు తరలించామని వెల్లడించారు. ఈరోజు ఉదయం తనకు అస్వస్థతగా ఉందని, కడుపులో నొప్పిగా ఉందని పోసాని చెప్పాడని తెలిపారు. దీంతో రాజంపేట ప్రభుత్వాసుపత్రిలో చేర్చామని వెల్లడించారు. ఆ తర్వాత అక్కడి నుండి కడప రిమ్స్కు తరలించామన్నారు.పోసానికి అన్ని వైద్య పరీక్షలు నిర్వహించారని, ఈసీజీ సహా ఛాతీకి సంబంధించిన పరీక్షలు కూడా నిర్వహించారని ఈ వైద్య పరీక్షల్లో ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవని వెల్లడైందని తెలిపారు. అతను నాటకమాడాడని తమకు అర్థమైందని తెలిపారు. పోసానికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవని, పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడని వెల్లడించారు

# మున్సిపాల్టీల నిధులు ఆయా మున్సిపాల్టీల అభివృద్ధికే

**అమరావతి మార్చి 01 (రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్ లోని మున్సిపాలిటీలకు మంత్రి పొంగూరు నారాయణ శుభవార్త చెప్పారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బడ్జెట్‌లో మున్సిపల్ శాఖకు, సీఆర్డీఏ కు అధిక నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వానికి పాలన చేతకాకపోవడంతో కేంద్రం ఇచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులు సైతం మళ్లించారని, దీంతో రాష్ట్రాభివృద్ధి కుంటుపడిందన్నారు. ఇక మున్సిపల్ శాఖ విషయానికి వస్తే ప్రజలు మున్సిపాల్టీలు, కార్పొరేషన్లకు ప్రజలు చెల్లించే పన్నులు చట్టం ప్రకారం స్వపరిపాలనలో భాగంగా ఆ ప్రాంత అభివృద్ధికి ఖర్చు చేయవచ్చని అన్నారు.
డ్రెయిన్లు శుభ్రం చేసుకోవడం, తాగు నీటి అవసరాలకు వినియోగించుకోవడం, స్వచ్ఛతా తదితర ప్రజోపయోగకర కార్యక్రమాలకు కౌన్సిల్ ఆమోదంతో ఖర్చు చేసుకోవచ్చని, అయితే గత ప్రభుత్వం స్వపరిపాలనకు చరమగీతం పాడుతూ సీఎఫ్ఎంఎస్‌కు మళ్లించడంతో ఎక్కడి పనులు అక్కడే



నిలిచిపోయాయన్నారు. దీంతో కనీసం బ్లీచింగ్ కొనటానికి కూడా నిధులు లేక అల్లాడిపోయే పరిస్థితి నెలకొందని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఏప్రియల్ ఒకటి నుంచి ఏ మున్సిపాల్టీలో వసూలయ్యే పన్నులు ఆ మున్సిపాల్టీయే ఖర్చు చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. అందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి నారాయణ ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో అమరావతి టెండర్ల ప్రక్రియ ఆలస్యం అయిందని, మార్చి పదో తేదీన టెండర్లు ఖరారు చేసి ఆ తర్వాత పనులు ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. ప్రణాళికాబద్ధంగా అమరావతి నిర్మాణ పనులు చేస్తామన్నారు. మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తిచేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. రాజధాని స్వయం సమృద్ధి ప్రాజెక్టు అని, ఎక్కడా ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుంచి అదనంగా ఖర్చు పెట్టడం లేదన్నారు. రాష్ట్ర ప్రజలు కట్టే పన్నుల నుంచి ఒక్క పైసా కూడా దీనికి వినియోగించడం లేదని వారిపై ఎలాంటి భారం లేదని స్పష్టం చేశారు. అందుకే ప్రపంచ బ్యాంకు, ఈడీబీ, హడ్కో లాంటి సంస్థలు రాజధాని నిర్మాణానికి రుణాలు మంజూరు చేశాయని తెలిపారు.
అమరావతి సీడ్ కేపిటల్ నుంచి 16 వ నెంబర్ జాతీయ రహదారికి కలిపే రోడ్ల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతాయని మంత్రి చెప్పారు. వీటి తర్వాత మధ్యలో నిర్మాణం నిలిచిపోయిన సీడ్ యాక్సిస్ రోడ్ నిర్మాణం కూడా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.

# ఆన్ లైన్ లో ఉపాధ్యాయుల బదిలీల నియంత్రణ ముసాయిదా చట్టం: మంత్రి నారా లోకేశ్

**అమరావతి మార్చి 01 (రిపబ్లిక్ న్యూస్):**
ఉపాధ్యాయుల బదిలీలను పారదర్శకంగా చేపట్టేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చెప్పారు. లోపరహితమైన బదిలీల ప్రక్రియ కోసమే నియంత్రణ ముసాయిదా చట్టం రూపొందించామని, దీన్ని ఆన్ లైన్ లో ఉంచుతున్నామని వివరించారు. రాష్ట్రంలో విద్యా ప్రమాణాల పటిష్టతపై దృష్టిసారించామని తెలిపారు.



cse.ap.gov.in/documents/DRAF పోర్టల్ లో సలహాలు, సూచనలను అందించాలని మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. అంతేగాకుండా... %draft.aptta2025@gmail.com ఈమెయిల్ ఐడీకి మార్చి 7వ తేదీ లోపు పంపవచ్చని వెల్లడించారు.

# తగ్గిన జెలెన్‌స్కీ

**అమెరికాతో ఖనిజ ఒప్పందానికిఓకే**

**ట్రంప్‌తో వాగ్వాదం తరువాతమనసు మార్చుకున్న ఉక్రెయిన్‌అధ్యక్షుడు**

**రష్యాతో కాల్పుల విరమణతమకు ప్రమాదకరమన్న జెలెన్‌స్కీ**

**ఐరోపా దేశాల సంఘీభావం**

**ఉక్రెయిన్‌కు చెంపపెట్టు : రష్యా**

కీవ్ : అమెరికా లోని శ్వేతభవనంలో శు క్రవారం అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అ యినప్పుడు తన పోరాట స్వరంతో ప్ర కంపనలు సృష్టించిన ఉక్రెయిన్ అధ్యక్షు డు జెలెన్‌స్కీ ఎట్టకేలకు శనివారం ఖనిజ ఒప్పందానికి సిద్ధమయ్యారు. శుక్రవా రం భేటీలో ఖనిజ ఒప్పందంపై అమెరి కా, ఉక్రెయిన్ దేశాల మధ్య సంతకాలు జరుగుతాయని అనుకున్నా , భేటీ వాడి గా, వేడిగా సాగడంతో అర్ధంతరంగా జె లెన్‌స్కీ నిష్క్రమించారు. అయితే ఖనిజ పంపద ఒప్పందానికి సిద్ధమేనని తాజా గా జెలెన్‌స్కీ ప్రకటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ఒప్పందం ఉక్రెయిన్ భద్రతకు హామీ ఇచ్చేందుకు తొలి అడుగు అవుతుందని ప్రకటించారు. ఈ ఒప్పందం ఉక్రెయిన్, అమెరికా దేశాల మధ్యఆర్థిక, రక్షణ సంబంధాలను మ రింత బలోపేతం చేస్తుందన్నారు.'అయి తే ఇది ఒక్కటే సరిపోదు. భద్రతా హా మీ లు లేకుండా రష్యాతో కాల్పుల విరమణ ఒప్పందం ఉక్రెయిన్‌కు చాలా ప్ర మాదకరం. గత మూడేళ్లుగా మేము పోరాడుతున్నాం.అమెరికా తమ వైపే ఉందని ఉక్రెయిన్ ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది" తన ఎక్స్ ద్వారా తెలియజేశారు. 'ఉక్రెయిన్ ఆవేదనను అందరూ వినాలి. ఎవరూ విస్మరించరాదు. యుద్ధం లోనే కాదు, ఆ తరువాత కూడా 'అని వివరించారు. రష్యాతో తాము సాగిస్తున్న యుద్ధానికి అమెరికా అందిస్తున్న సాయానికి ప్రగాఢ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే అమెరికా కాంగ్రెస్, అమెరికా ప్రజలు ద్వైపాక్షిక మద్దతు అందించారని ప్రశంసించారు. అమెరికా అందిస్తున్న సాయానికి , ప్రత్యేకించి గత మూడేళ్లుగా పూర్తికాల దాడులతో రష్యా సాగిస్తున్న యుద్ధంలో అన్ని విధాలా అందుతున్న సాయానికి ఉక్రెయిన్ ప్రజలు నిత్యం అమెరికాను అభినందిస్తుంటారని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. ఉక్రెయిన్ రక్షణ ప్రయత్నాలకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆమోదమే యుద్ధ గమనానికి నిర్ణయాత్మకమవుతుందని వివరించారు. 'ట్రంప్ సాయం తమకు ఎంతో కీలకం. ఆయన యుద్ధం పరిసమాప్తం కావాలని ఆకాంక్షిస్తున్నారు. కానీ తమకు మించి మరెవరూ శాంతిని కోరుకోవడం ఇది స్వేఛ్ఛాస్వాంతత్ర్యాల కోసం సాగుతున్న సమరం. మా మనుగడ కోసం సాగిస్తున్నాం' అని ఎక్స్ పోస్ట్‌లో నిన్నటి శ్వేతభవనం సమావేశం ఫోటో జత చేసి పెట్టారు.
శ్వేతభవనం లోని అధ్యక్షుడు ట్రంప్‌కు, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి భేటీ సందర్భంగా వాడి, వేడి వాగ్వివాదాలు సాగడం, జెలెన్‌స్కీని అవమానించేలా తక్కువ చేయడం తదితర అనూహ్య పరిణామాలు ఉక్రెయిన్ మద్దతు ఐరోపా భాగస్వామ్య దేశాల్లో తీవ్ర ఆగ్రహావేశాలు కలిగించాయి. ఐరోపా దేశాలతో పాటు ప్రపంచం లోని మిగతా దేశాలు కూడా జెలెన్‌స్కీకి ధైర్యం కల్పిస్తూ తామంతా అండగా ఉన్నామని సంఘీభావం ప్రకటించాయి. జెలెన్‌స్కీ ఎక్స్ ఖాతా అంతా మద్దతు సందేశాలతో నిండిపోయింది.

# వ్యవసాయం , గ్రామీణ శ్రేయస్సుపై
# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెబినార్ కార్యక్రమం

**కర్నూలు ప్రతినిధి మార్చి 0 1 (రిపబ్లిక్ న్యూస్)**
డిపార్ట్మెంట్ అఫ్ ఫైనాన్సియల్ సర్వీసెస్, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్, డిపార్ట్మెంట్ ఆఫ్ అనిమల్ హస్బండ్రీ అండ్ డైరీ, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిషరీస్ సంయుక్త ఆధ్వర్యంలో వ్యవసాయం మరియు గ్రామీణ శ్రేయస్సు అంశంపై ముఖ్యమైన వెబినార్ కార్యక్రమం కర్నూలులోని ఉద్యాన భవనం, A క్యాంపు ప్రాంగణంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగింది. ఈ కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.
కర్నూలు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎస్.ఆర్. రామచంద్రరావు తెలియజేసిన వివరాల ప్రకారం, ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ గారు ప్రకటించినట్లుగా, కిసాన్ క్రెడిట్ కార్డ్ ( KCC% ) ద్వారా అందించబడే వ్యవసాయ వడ్డీ రుణ రాయితీ 3 లక్షల నుండి 5 లక్షలకు పెంచనున్నట్లు తెలియజేశార. దీని ద్వారా వ్యవసాయ రంగంలో స్వల్పకాలిక రుణాలు మరింత పెరిగి, రైతులకు ఉపయోగపడతాయి. కర్నూలు జిల్లాలో డిసెంబర్ నాటికి 4,04,799 రైతులకు ?6,985.98 కోట్లు స్వల్పకాలిక రుణాలు మంజూరు చేసినట్లు, రాబోయే రబీ సాగులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వెసులుబాటుతో దాదాపు 4 లక్షల మందికి మేలు జరుగుతుందని %ాణవీ% తెలియజేశారు.

**: ప్రస్తుతం వ్యవసాయ క్రెడిట్ సంబంధిత ప్రధాన సవాళ్లు:**

క్రెడిట్ పరిమితిలో మార్పుల అవసరం %-% 2006-07 నుండి రుణ పరిమితిలో మార్పులేకుండా ఉంది. పెరిగిన సాగు ఖర్చులను దృష్టిలో ఉంచుకుని సవరించాల్సిన అవసరం ఉంది..
అనధికారిక రుణ వనరులపై ఆధారపడటం %- NABARD% నివేదిక 2022 ప్రకారం, 25% వ్యవసాయ రుణాలు అధిక వడ్డీ రేట్లతో వ్యవసాయేతర వనరుల ద్వారా లభిస్తున్నాయి.





పశు సంవర్ధక, మత్స్యకార రైతులకు తక్కువ రుణ పరిమితి %-% ప్రస్తుతం వ్యవసాయ కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి ?3 లక్షలు కాగా, పశు సంవర్ధక మరియు మత్స్యకార రైతులకు ఇది ?2 లక్షలుగా ఉంది. దీని వల్ల సంబంధిత రంగాలలో పెట్టుబడులు తగ్గుతున్నాయి.
వర్షాధారిత మరియు గిరిజన ప్రాంతాల్లో అసమాన క్రెడిట్ వితరణ %-% చాలా ప్రాంతాల్లో వ్యవసాయ రుణ ప్రాప్తి తగ్గిపోతోంది. దీన్ని అధిగమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

**: రుణ పరిమితి పెంపుతో రైతులకు కలిగే ప్రయోజనాలు:**

2023-24లో వ్యవసాయ రుణ లబ్ధి ?9.81 లక్షల కోట్ల నుంచి 2029-30 నాటికి ?20 లక్షల కోట్లకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోంది.
అధిక విలువ గల ఉద్యానవన, వాణిజ్య పంటలు, డెయిరీ, పౌల్ట్రీ, మత్స్యకార్యకలాపాల్లో పెట్టుబడులు పెరుగుతాయి.
రైతులు మెరుగైన విత్తనాలు, ఎరువులు, యాంత్రీకరణ, పోస్ట్-హార్వెస్ట్ సదుపాయాలు పొందేందుకు మరింత క్రెడిట్ వాడుకునే అవకాశం ఉంటుంది.




ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన మరియు పశువుల బీమా పథకాలతో KCCని సమగ్రంగా అనుసంధానించేందుకు చర్యలు తీసుకోనున్నారు.
ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ గారు మాట్లాడుతూ దేశంలో రైతులకు మేలుచేసే దిశగా ప్రధాన మంత్రి ఎన్నో పథకాలను శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రధాని ప్రవేశపెట్టిన కొత్త కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా దేశవ్యాప్తంగా రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుందని వివరించారు.
ఈ కార్యక్రమం లో కర్నూలు జిల్లా నాబార్డ్ డీడీఎం , వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ జిల్లా అధికారులు, కర్నూలు జిల్లా అన్ని బ్యాంకు జిల్లా అధికారులు, వివిధ ప్రాంతాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 03 వ తేదీ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం...

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**




కర్నూలు ప్రతినిధి మార్చి 01(రిపబ్లిక్ న్యూస్)
ఈనెల 03 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కూటమి పద్దు జనరంజక పద్దు

**నాయి బ్రాహ్మణుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం**

**పాలకవీటి విజయకుమార్**

**రాష్ట్ర డైరెక్టర్ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్**



**కర్నూలు ప్రతినిధి మార్చి 01(రిపబ్లిక్ న్యూస్)**
కూటమి ప్రభుత్వం 2025-2026 వార్షిక బడ్జెట్లో నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించడం జరిగింది, గతంలో ఉన్న ఆదరణ పథకాని పునః ప్రారంభిస్తూ ఆదరణ పథకానికి 1000 కోట్లు, అదేవిధంగా గతంలో నాయి బ్రాహ్మణ సెల్యూట్ షాపులకు ఉచిత విద్యుత్తు150 యూనిట్లు ఉండగా ప్రస్తుతం దాని 200 యూనిట్లు పెంచడం జరిగింది, నాయి బ్రాహ్మణ సెలూన్ షాపులకు ఉచిత విద్యుత్ పథకాన్నికి 450 కోట్లు బడ్జెట్లో ప్రవేశపెట్టడం జరిగింది, ఈరోజు నాయి బ్రాహ్మణ అభివృద్ధికి కృషి చేస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ గారికి, మరియు సీఎం, చంద్రబాబు నాయుడు గారికి రాష్ట్ర నాయి బ్రాహ్మణుల తరుపున ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లా పాలకవీటి విజయకుమార్ గారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుబ్బయ్య, రామచంద్రుడు, బాల ఉషేనయ్య, రామ్మోహన్, కిట్టు, సురేష్, శివప్రసాద్,అశోక్, ఈశ్వర్, బాలు కృతజ్ఞతలు చెప్పడం జరిగింది.

## మొదటి హామీకే దిక్కులేదు..
## మహిళలకు ఉచిత బస్సు ఊసే లేదు

**: కొత్తూరు సత్యం**

కర్నూల్లో ప్రతినిధి మార్చి 01 ( రిపబ్లిక్ న్యూస్)
కూటమి ఇచ్చిన హామీలు మొట్టమొదటి హామీ నిరుద్యోగ భృతి ఆ హామీని కూడా నిలబెట్టుకోలేని ప్రభుత్వం మాటలు ఎక్కువ చేతల్లో తక్కువ కర్నూల్ డి సి సి మాజీ ప్రధాన కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణ గుప్తా విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి సారిగా ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ నెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తాం అధికారంలోకి వచ్చాక అంటూ చెప్పిన నాయకులు, అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ భృతి కి ఒక్క ఐదు పైసలు కూడా నిధులు కేటాయించలేదని ఆయన విమర్శించారు. ఇక రెండో పథకమైన తల్లికి వందనం కు కేటాయించిన బడ్జెట్ ఇంకా 3 వేల కోట్లు అవసరమని ఆయన తెలిపారు. ఈ నిధులు కేటాయించకపోతే సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం వర్తించదని ఆయన తెలిపారు. ఇక మూడవ పథకమైన అన్నదాత సుఖీభవ పథకం కు ఇంకా నాలుగు వేల కోట్ల రూపాయలు అవసరమని ఆయన తెలిపారు. నాలుగో హామీ ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు కోటి 55 లక్షల




మంది ఈ పథకం కు అర్హులైతే దాన్ని 95 లక్షలకు కుదించారని ఆయన విమర్శించారు ఇంకా 1300 కోట్లు కోట్లు అవసరమని ఆయన తెలిపారు. ఐదు హామీ విషయానికి వస్తే ప్రతి మహిళకు నెలకు 1500 పథకం దీనిని తెలుగుదేశం పార్టీ వారు బలంగా ప్రచారం చేశారని ఈ పథకానికి సుమారు 32 వేల కోట్లు అవసరమని ఈ బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. ఇక ఆరో హామీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ఈ పథకం కు 350 కోట్లు ఖర్చు అవుతుంది అయితే ఈ పథకానికి బడ్జెట్లో కేటాయింపులు శూన్యం అని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఆరు పథకాలలో మూడు పథకాలకు నిధులు అరకొర మిగతా మూడు పథకాలకు మంగళం పాడారని ఆయన ఎదవ చేశారు ఇప్పటికైనా ప్రజలు తెలుగుదేశం పార్టీ గాని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గాని మాటలు ఎక్కువ చెప్తారు చేతుల్లో తక్కువ చూపిస్తారని అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే ఇచ్చిన హామీలను నూటికి నూరుపాళ్ళు నెరవేరుస్తారని ఆయన తెలిపారు. ప్రజలు ఇప్పటికైనా మంచి ఆలోచనతో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఉండి ఉంటే ఇచ్చిన హామీలను అమలు జరిగేదని అని తెలిపారు.
కర్నూలు ఉమ్మడి జిల్లా లో ఉన్న ప్రాజెక్టులు పట్ల వివక్షత చూపించారని గుండ్రేవుల గురించి ఊసే లేదని, వేదవతి ఆర్డీఎస్ కుడి కాలువలకు నిధులు కరువు అయిందని గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన జరిగిన గుండ్రేవుల రిజర్వాయర్ కు ఒక్క పైసా కూడా నిధులు కేటాయించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు 2980 కోట్లు పరిపాలన అనుమతి ఇచ్చారని.. నేడు మంగళం పాడారని ఆయన విమర్శించారు. పత్తికొండ, ఆలూరు నియోజకవర్గం 60 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చే హంద్రీనీవా, పత్తికొండ రిజర్వాయర్ కుడి ఎడమ కాలువల నిధులు కేటాయించకపోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. అనంతపురం, చిత్తూరు జిల్లాలకు కృష్ణా జలాలు తీసుకెళ్లడానికి ప్రధాన కాలువ విస్తరణకు మాత్రమే పెద్దపీట వేయడం జరిగిందన్నారు.

## విద్యార్థిని శ్రీలేఖ ను పరామర్శించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**మెరుగైన వైద్య సేవలు అందచేయాలని వైద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్**

కర్నూలు, ప్రతినిధి మార్చి 01: (రిపబ్లిక్ న్యూస్)
సి.బెళగల్ మండలం, పోలకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థిని శ్రీలేఖ మీద చెట్టు విరిగి పడడంతో గాయాలై ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో అడ్మిట్ చేసిన నేపథ్యంలో శనివారం ఉదయం 6 గంటలకు ఆస్పత్రికి వెళ్లి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విద్యార్థినిని పరామర్శించారు.పోలకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ డే సందర్భంగా పాఠశాల లో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్కూలు ఆవరణంలో మీటింగ్ జరుగుతుండగా హఠాత్తుగా పక్కన ఉన్న చెట్టు కూలిపోయి విద్యార్థుల మీద పడడంతో 8వ తరగతి చదువుతున్న శ్రీలేఖ అనే విద్యార్థిని కి నడుముకు గాయాలు కాగా మరో 6



మందికి చిన్నపాటి గాయాలు అయ్యాయి. నడుముకు దెబ్బ తగిలిన విద్యార్థినిని అంబులెన్స్ లో గ్రామంలో ఉన్న పి హెచ్ సి కి తరలించి, అక్కడ ఫస్ట్ ఎయిడ్ చేయించి, కర్నూలు జనరల్ హాస్పిటల్ లో అడ్మిట్ చేశారు.. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఉన్న విద్యార్థినిని పరామర్శించారు.. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినికి మెరుగైన వైద్య సేవలు అందచేయాలని ఆస్పత్రి సూపరింటెండెంట్, వైద్యులను ఆదేశించారు..తల్లిదండ్రులతో మాట్లాడి, ఆందోళన చెందవద్దని, విద్యార్థినికి మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు..కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, సంబంధిత విభాగాల వైద్యులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి

**రాజధానిపై విస్తృత ప్రచారం కల్పించాలని చంద్రబాబు సూచన**

**అమరావతి కోసం విరాళాలు సేకరించాలన్నది తన లక్ష్యమన్న వైష్ణవి**

**యువతకు వైష్ణవి ఆదర్శంగా నిలుస్తుందన్న చంద్రబాబు**

**అమరావతి మార్చి 01 (రిపబ్లిక్ న్యూస్):**
రాజధానికి బ్రాండ్ అంబాసిడర్గా నియమితులైన వైద్య విద్యార్థిని అంబుల వైష్ణవి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిశారు. వైష్ణవిని బ్రాండ్ అంబాసిడర్గా నియమిస్తూ సీఆర్డీయే ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబును వైష్ణవి సచివాలయంలో శుక్రవారం కలిశారు. అతిచిన్న వయసులోనే అంబాసిడర్గా నియమితులైన వైష్ణవిని సీఎం చంద్రబాబు అభినందించారు. రాష్ట్రాభివృద్ధిలో యువత పాలుపంచుకోవాలని, అలాంటి వారికి వైష్ణవి ఆదర్శంగా నిలుస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. అమరావతి కోసం విరాళాలు సేకరించాలన్నది తన లక్ష్యమని వైష్ణవి సీఎంకు వివరించారు. రాజధానిలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను, సంబంధిత అంశాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సీఎం ఆమెకు సూచించారు. కాగా, అంబుల వైష్ణవి గత ఏడాది జూన్లో రాజధానికి రూ.25 లక్షలు, 2019కి ముందు పలు దఫాలుగా రూ.25 లక్షలను విరాళంగా అందించారు.



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



## బడ్జెట్ పై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు అర్థరాహితం
### గత పాలకుల కంటే రెండింతలు అధికంగా కూటమి ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కేటాయించింది.- ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు ప్రతినిధి మార్చి 01 రిపబ్లిక్ న్యూస్**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు అర్థరాహితమని ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు...కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు పెన్షన్ డబ్బులను అందజేశారు.. సందర్భంగా ఎం.పి నాగరాజు మాట్లాడుతూ గత పాలకుల కంటే రెండింతలు అధికంగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించిందని తెలిపారు.. అన్ని వర్గాలకు మేలు చేసేలా బడ్జెట్ రూపొందించారన్నారు.. ఇక ఎన్నికల మ్యానిఫెస్టోలోని హామీలకు కట్టుబడి ఉన్నామన్న ఎం.పి..రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు..ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కృష్ణ యాదవ్, రఫిక్, సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు..

## క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి టీజీ. భరత్



**కర్నూలు ప్రతినిధి మార్చి 01 రిపబ్లిక్ న్యూస్**
ఏపీ స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ కర్నూలు జిల్లా క్యాలెండర్ ను రాష్ట్ర మంత్రి టీజీ. భరత్ ఆవిష్కరించారు. కర్నూలు నగరంలోని ప్రభుత్వ అతిథి గృహంలో నిర్వహించిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ. భరత్ పాల్గొన్నారు. ఈసందర్భంగా నాన్ గెజిటెడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను మంత్రి కొనియాడారు. ఈకార్యక్రములో ఏపీ స్టేట్ ఆడిట్ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్.ఎన్. నాగరాజు,అసోసియేట్ ప్రసిడెంట్ రామకృష్ణ,జనరల్ సెక్రటరీ లక్ష్మీ నారాయణ,ట్రెజరర్ రాజా, వైస్ ప్రసిడెంట్లు ఫయాజ్, ఇందిరా ఈసీ మెంబర్స్ చిన్నరాణెమ్మ, సాధిక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమ మాధవ స్కూలులో ఘనంగా సైన్స్ డే వేడుకలు





**కర్నూలు ప్రతినిధి మార్చి 01 రిపబ్లిక్ న్యూస్:** సైన్స్ దినోత్సవాన్ని కర్నూలు లో ఘనంగా నిర్వహించారు. నగరంలోని సంతోష్ నగర్ లో ఉన్న ఉమమాధవ స్కూలులో సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు వివిధ నమూనాలు ఏర్పాటు చేసి వాటిపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ మాధవకృష్ణ ప్రారంభించారు. సీవీ. రామన్ పుట్టినరోజు సందర్భంగా సైన్స్ డేను నిర్వహించారు. ఈకార్యక్రమంలో నీటి నుంచి విద్యుత్ ఎలా తయారు చేస్తారు, కుంభమేళా ప్రత్యేకత, శరీర అవయవాలు వాటి పనితీరు, రక్త పరీక్షలు తదితర అంశాలను విద్యార్థులు సైన్స్ ఫైర్ ను చూసేందుకు వచ్చిన వారికి తెలియజేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవకృష్ణ, ఉపాధ్యాయులు చంద్ర, సుభాషిణి, సాయి దుర్గా,హర్షిత,అరవింద్, సునీత, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఇంటర్ పరీక్షలు ప్రారంభం.. 9 మంది గైర్హాజరు

**బండి ఆత్మకూరు, మార్చి 01, (రిపబ్లిక్ న్యూస్):-** రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ పబ్లిక్ పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. అయితే స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనీ పరీక్ష కేంద్రంలో ఇంటర్ మొదటి సంవత్సరం పబ్లిక్ పరీక్షల్లో 239 మంది జనరల్ విద్యార్థులు, 49 మంది ఒకేషనల్ విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా వీరిలో 9 మంది గైర్హాజరైనట్లు పరీక్షల చీఫ్ సూపరిండెండెంట్ వెంకటనారాయణ తెలిపారు. ఇందులో జనరల్ విద్యార్థులు 239 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా మొదటి రోజు 2003 మంది మాత్రమే హాజరయ్యారని వీరిలో 6 మంది గైర్ హాజరైనట్లు ఆయన చెప్పారు. అలాగే ఒకేషనల్ కోర్సులో 49 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 46 మంది మాత్రమే హాజరయ్యారని ముగ్గురు గైర్ హాజరైనట్లు చీఫ్ సూపరెంటెండెంట్ తెలిపారు. కాగా పరీక్షలు పూర్తిగా సీసీ కెమెరాలు పర్యవేక్షణలో జరిగినట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షల్లో డీఈసీ మెంబర్స్ గా అధ్యాపకులు కృష్ణయ్య, ప్రభాకర్ లు పరీక్షా కేంద్రాన్ని పర్యవేక్షించారు.

# మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవం - 2025

- అంతర్జాతీయ మహిళా దిన వారోత్సవాలు.
- జిల్లా ఎస్పీఆదేశాలతో జిల్లాలోని పోలీస్ స్టేషన్లో మహిళలు,విద్యార్థినిలకు ఓపెన్ హౌస్.
- అవగాహన ర్యాలీలు నిర్వహించిన.... కర్నూల్ జిల్లా పోలీసులు.
- మహిళలు మరియు చిన్నారుల రక్షణ, వారి భద్రతే మా ప్రధాన ధ్యేయం...

కర్నూల్ జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్




**కర్నూలు ప్రతినిధి మార్చి 01(రిపబ్లిక్ న్యూస్)**
మార్చి 8 వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దిన వారోత్సవాలలో భాగంగా జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో మహిళల భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా మెడికల్ క్యాంపు, ఓపెన్ హౌస్ ను సందర్శించిన మహిళలు, విద్యార్థినిలకు పోలీస్ అధికారులు పోలీస్ స్టేషన్ లో జరుగు విధులు, మహిళా సహాయ కేంద్రం పట్ల అవగాహన, పోలీసులు పనితీరు, వాడే పరికరాలు, పలు రికార్డుల నిర్వహణ తదితర విషయాలపై వివరించారు.మహిళా పిఎస్ డిఎస్పి శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో కర్నూల్ కలెక్టరేట్ గవర్నమెంట్ హాస్పిటల్ నుండి పోలీసులు ఐ సి డి ఎస్ ఇతర శాఖల వారు కలిసి మహిళ ల భద్రత ,హక్కులు సాధికారతపై అవగాహన ర్యాలీ చేపట్టారుమహిళా చట్టాలు, ఫోక్సో యాక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ సామాజిక మాధ్యమాలు మరియు సైబర్ క్రైమ్స్ పై తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

బాలికలు తప్పనిసరిగా స్వీయ రక్షణ కలిగి ఉండాలని, ఎదుటివారి నుండి తమను తాము రక్షించుకోవడం నేర్చుకోవాలని తెలిపారు.

స్వీయ రక్షణ నైపుణ్యాలు, దృఢంగా మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని, అదేవిధంగా సైబర్ భద్రత నియమాలు గురించి ప్రస్తుతం మనం టెక్నాలజీ యుగంలో ఉన్నామని,స్మార్ట్ మొబైల్స్ ఎక్కువగా వాడవద్దని, మొబైల్ ఫోన్స్ ఎక్కువగా వాడటం వలన సైబర్ క్రైమ్ లాంటి నేరాలు, జరగడానికి అవకాశం ఉందని, అనాథరైస్డ్ యాప్స్ మరియు మొబైల్స్ లో వచ్చే లింకులు సెలెక్ట్ చేయవద్దని తెలిపారు. జిల్లాలోని అనేక ప్రాంతాల నుండి వచ్చిన బాలికలందరూ మంచిగా చదువుకొని సమాజానికి, దేశానికి, రాష్ట్రానికి ఉపయోగపడాలని తెలిపారు.పోలీస్ శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్లవేళలా పోలీస్ సిబ్బంది సహాయం,సహకారాలు ఉంటాయని పోలీస్ అధికారులు తెలియజేశారు.

మహిళలు/చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్‌లైన్ నెంబర్లు చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్:181,పోలీస్ హెల్ప్ లైన్:100 / 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930 , పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నంబర్ 7777877722 కు నెంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలియజేశారు.





# ఇది అంకెల గారడి బడ్జెట్

### నగర కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష

**కర్నూల్ ప్రతినిధి మార్చి 01 రిపబ్లిక్ న్యూస్**
ఇటీవల కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడి బడ్జెట్ అని కర్నూల్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కె జిలాని భాష శనివారం ఉదయం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిలాని భాష మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ 3.22 లక్షల కోట్ల రూపాయలని ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మొదటిసారిగా అంకెల గారడి ప్రభుత్వమని, బడ్జెట్ ఓట్ల కోసం ప్రజలకు హామీలు ఇచ్చి అందలం ఎక్కి కూర్చున్నారని ఈరోజు ఇచ్చిన హామీలను విస్మరించారని ఇచ్చిన హామీలను బడ్జెట్లో ఏ ఒక్కటీ కేటాయించ కుండా అరకొర బడ్జెట్ ఇది కూటమి ప్రభుత్వమా కోతల ప్రభుత్వమా అని ప్రశ్నించారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో 54 లక్షల రైతులకు 6300 కోట్ల రూపాయలు కేటాయించడం అయినదని గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బంది పడుతుంటే ముష్టి 300 కోట్లు బడ్జెట్లో కేటాయించడం విడ్డూరంగా ఉందని, తల్లికి వందనం కార్యక్రమంలో ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ 15000 ఇస్తామన్నారు మీ ప్రభుత్వంలో వాటికి 12,000 కోట్ల రూపాయల అవసరమైతే 9600 కోట్లు మాత్రమే మీ బడ్జెట్లో కేటాయించారని, ఎంతమందిని మీ లిస్టు నుంచి తీసివేయాలని మీ ఉద్దేశం అని మహిళలకు ఉచిత బస్సు అన్నారని ఆ ఊసే లేదని ఈ బడ్జెట్లో వాటికి పైసా కేటాయించలేదని వెనుకబడిన రాయలసీమ జిల్లాలకు పైసా కేటాయించలేదని ఒకప్పటి రథనాలు సినిమా ఇప్పుడు సమస్యలసీమగా మారిందని రాయలసీమ అభివృద్ధి కోసం ఇక్కడి మంత్రులు ఒకరైన మాట్లాడాలని ప్రశ్నించారు. ఇలా అమలు కాని హామీలు ఇచ్చి విద్యార్థులను, మహిళలను, రైతులను మోసం చేయడమే అని మహాశక్తి పథకం నెలకు 1500 రూపాయలని 18 సంవత్సరాల దాటిన ప్రతి ఆడపిల్లకి 1500 రూపాయలు ఇస్తామన్నారని ఈ బడ్జెట్లో ఆ ఊసే లేదని దీపం 2 పథకంలో బడ్జెట్లో కోత విధించారని ప్రతి ఒక్క పథకానికి కోత విధించారని ఇది కోతల ప్రభుత్వము ఒకసారి టిడిపి జనసేన బిజెపి మూడు పార్టీల వారు కూర్చుని ఆలోచించుకోవాలని ఇలాంటి అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడం ఎంతవరకు సబబు అని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను అని మీ పాలన వచ్చి 9 నెలలు కాలేదు అప్పుడే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని ఇప్పుడు ఎన్నికలు వచ్చినా మీకు 10 సీట్లు కూడా దక్కవని ఆలోచనలో ఉన్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి సుదీర్ఘ అనుభవం ఉంది ఉన్న మీరు ఇలాంటి అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడం మంచిది కాదని మరోసారి టిడిపి ప్రభుత్వం కొనసాగాలంటే అమలు కాని హామీలు ఇవ్వకూడదని ఒకవేళ ఇస్తే తొమ్మిది నెలల్లో లక్ష కోట్ల అప్పులు చేసిన మీరు ఆ డబ్బులు ఎక్కడ పెట్టారని రాష్ట్ర ఆదాయాన్ని ఎక్కడ వినియోగిస్తున్నారని ప్రశ్నించారు రాష్ట్ర ప్రజలకు తెలియపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్వేత పత్రం విడుదల చేయాలని జిలాని భాష గారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఎస్ సి బజారన్న ఐఎన్టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సుంకన్న, మహిళ కాంగ్రెస్ మాజీ చైర్మన్ ఎస్ ప్రమీల, మాజీ కోఆర్డినేషన్ చైర్మన్ అనంత రత్నం మాదిగ, ఈ లాజరస్, ఖాద్రి పాషా, రియాజుద్దీన్, బి సుబ్రహ్మణ్యం, ఆర్ ప్రతాప్, వసి భాష మొదలగువారు పాల్గొన్నారు.




# జర్నలిస్ట్ ల సంక్షేమానికి కృషి చేస్తాం

### యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్)

**కల్లూరు ప్రతినిధి మార్చి 01 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లా,కల్లూరు మండలంలోని జర్నలిస్ట్ ల సంక్షేమానికి కృషి చేస్తామని యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) రాష్ట్ర నాయకులు నీలం సత్యనారాయణ,చిన్న రామాంజనేయులు,కర్నూలు నగర కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు నాగేంద్రలు అన్నారు.శనివారం కల్లూరు మండలం ఎంపిడిఒ కార్యాలయంలో యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) రాష్ట్ర నాయకులు నీలం సత్యనారాయణ,చిన్న రామాంజనేయులు,కర్నూలు నగర కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు నాగేంద్ర, మునిస్వామిల ఆధ్వర్యంలో కల్లూరు మండలం జర్నలిస్ట్ ల జనరల్ బాడీ సమావేశం ఏర్పాటుచేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ ల పట్ల ప్రభుత్వాలు వివక్ష చూపుతున్నాయని అన్నారు.ఈ నేపథ్యంలో జర్నలిస్ట్ ల ఐక్యత ఎంతో అవసరం అని చెప్పారు.జర్నలిస్ట్ ల సంక్షేమంలో భాగంగా అక్రిడిటేషన్ లు, జర్నలిస్ట్ ల పిల్లలకు విద్యారాయితీ,ఇళ్ల స్థలాలు అందివ్వాల్సిన బాధ్యతను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని పేర్కొన్నారు.అదేవిదంగా గత 17ఏళ్లుగా జగన్నాథగట్టు జర్నలిస్ట్ ల ఇళ్లస్థలాల్లో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, భవిష్యత్ లో ఇళ్ల స్థలాలపై దీర్ఘకాల పోరాటాలు సాగించాల్సిన అవసరం ఉందన్నారు.జర్నలిస్ట్ ల సమస్యల పట్ల చిత్తశుద్ధితో యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) పోరాటాలు సాగించి జర్నలిస్ట్ ల అభివృద్ధికి పాటుపడతామని వారు తెలియచేశారు.కావున మండలంలోని జర్నలిస్ట్ లు యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) పోరాటాలకు తమ మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన సీనియర్ జర్నలిస్ట్, అడ్వకేట్ బద్దం లక్ష్మినారాయణ మాట్లాడుతూ జర్నలిస్ట్ ల కోసం 24ఐ7 ఎల్లవేళల అందుబాటులో ఉంటామని అన్నారు.జర్నలిస్ట్ లకు న్యాయ సలహాలు ఇవ్వడమే కాకుండా అత్యవసర సమయాల్లో అండగా నిలుస్తామని పేర్కొన్నారు.అనంతరం కల్లూరు మండలం కమిటీని ఎన్నుకున్నారు.



**నూతన కమిటీ :**

**అధ్యక్షులు :** మధుసూదన్,
**కార్యదర్శి :** లోకేష్,
**కోశాధికారి :** లక్ష్మి నారాయణ,
**ఉపాధ్యక్షులు :** శ్రీనివాసులు,
**ఉపాధ్యక్షులు :** వై.వెంకటేశ్వర్ రెడ్డి,
**సహాయ కార్యదర్శి :** మహేష్ గౌడ్,
**సహాయ కార్యదర్శి :** వజ్రరాజు,
**కార్యవర్గ సభ్యులు :**
శేఖర్,జేమ్స్, పరమేష్,విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, మల్లికార్జున, సుంకన్న,మధు,వెంకటేష్.

# నగరపాలక అధికారులతో మంత్రి టి.జి. భరత్ సమీక్ష

**నగర ప్రగతికి ప్రణాళికలు రూపొందించండి  పారిశుద్ధ్యం, కుక్కల సమస్య పరిష్కారానికి దృష్టి సారించండి**

**అభివృద్ధి పనులను గడువులోపు పూర్తి చేయాలి**





**కర్నూలు ప్రతినిధి మార్చి 01 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు వచ్చే వేసవిలో నగరంలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టి.జి. భరత్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో మంత్రి నగరపాలక అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్మార్ట్ సిటీకి ధీటుగా నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రగతి ప్రణాళికలను రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన తర్వాత గడువులోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని సూచించారు. వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో కార్పొరేషన్ పరిధిలోని 52 వార్డుల్లో ఎలాంటి తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా, అవసరమైన ముందస్తు చర్యలను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పనులను మరింత మెరుగుపరచాలని, కుక్కలకు సంతాన నిరోధక శస్త్ర చికిత్సల రోజువారీ సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. చెత్తా సేకరణ వాహనాల కొరత ఉన్నందున, మరమ్మత్తులు త్వరితగతిన చేపట్టాలని సూచించారు. పూడికతీత పనులు మరింత వేగవంతం చేయాలని, ఫిర్యాదులు రాకుండా ముందుగానే సమస్యలను పరిష్కరించాలని సూచించారు. శిథిలావస్థకు చేరుకున్న భవనాల తొలగింపునకు చర్యలు తీసుకోవాలని, రహదారుల నిర్మాణం, విస్తరణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని, నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తగు ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. బీసీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి అర్హులందరికీ అందేలా అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ యస్. రవీంద్ర బాబు, అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, మేనేజర్ యన్. చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె. విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, ఆర్ఓ జునైద్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షకులు నాగరాజు, సూపరింటెండెంట్లు సుబ్బన్న, స్వర్ణలత, రామకృష్ణ, వాజిద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక కష్టాలు ఉన్న హామీలు అమలు చేసే దిశలో ముందుకు వెళ్తున్నాం

## పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి టి.జి భరత్





**కర్నూల్ ప్రతినిధి మార్చి 01 ( రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ప్రజలకు మంచి చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని బంగారుపేటలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి స్వయంగా పింఛన్లు అందజేశారు. పింఛన్ల పంపిణీలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆయన లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు లేవని.. సమయానికి పింఛన్ అందజేస్తున్నారని మహిళలు మంత్రితో చెప్పారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో విధ్వంసం తప్ప జరిగిందేమీ లేదన్నారు. తమ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. సూపర్ 6 హామీలు ఒక్కొక్కటి అమలు చేస్తూ ముందుకు వెళుతున్నామన్నారు. దేశ విదేశాల్లోని పెట్టుబడిదారులు ఏపీవైపు చూసే పరిస్థితిని కల్పిస్తున్నామని చెప్పారు. తమ ప్రభుత్వం తీసుకొచ్చిన ఇండస్ట్రియల్ పాలసీ వల్ల ఏపీకి పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తున్నాయన్నారు. రానున్న రోజుల్లో ప్రజల కోసం ఎన్నో మంచి కార్యక్రమాలు చేసేందుకు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కష్టపడుతున్నట్లు తెలిపారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధిలో ముందుంచుతామన్నారు. పరిస్థితులను అర్థం చేసుకొని ప్రజలందరూ ఓపికతో ఉండాలని కోరుతున్నట్లు మంత్రి టి.జి భరత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యస్. రవీంద్ర బాబు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మండుటెండల్లో రేకు షెడ్లలో విద్య బోధన ...

## కనీస సౌకర్యాలు లేని స్కూళ్లతో విద్యార్థుల కష్టాలు.

**నెత్తిపై నిప్పుల వానను భరిస్తూ చదువుకోవాల్సిన స్థితి ఎందుకు?**

**భవిష్యత్తు చీకటి కాకూడదంటే చర్యలు తీసుకోండి!**



**దేవనకొండ మార్చి 01 (రిపబ్లిక్ న్యూస్) :**
కర్నూలు జిల్లా దేవనకొండ మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు దయనీయ పరిస్థితి ఇప్పుడు విద్యా వ్యవస్థపై పెను ప్రశ్నలెత్తుతోంది. వేలాది రూపాయలు ఫీజు వసూలు చేసే విద్యా సంస్థలు కనీస భవనాల్లేక రేకుల షెడ్ల కింద విద్యార్థులను కూర్చోబెట్టి బోధిస్తున్న తీరు అమానవీయంగా మారింది. ఈ పరిస్థితిలో రాబోయే వేసవికాలం విద్యార్థులకు ఒక యమసంకటంగా మారనుందా? ఇది తల్లిదండ్రుల హృదయాల్లో ఆందోళన కలిగించే ప్రశ్న. ఉష్ణోగ్రతలు రోజురోజుకీ పెరుగుతున్న వేళ, ఈ రేకుల షెడ్లు విద్యార్థుల ఆరోగ్యాన్ని దెబ్బతీసే ఉక్కపోత గదులుగా మారుతున్నాయి. పిల్లలు గంటల తరబడి నీరసంగా చదువుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. కొందరు తల్లిదండ్రులు పిల్లలను స్కూల్‌కి పంపించడానికే భయపడుతున్నారు. విద్యా సంస్థలు మాత్రం మౌనంగా ఉంటూ వసూళ్లకే ప్రాధాన్యత ఇస్తున్నాయి. ప్రభుత్వం ఈ విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందా? అధికారులకు ఇది కనిపించడంలేదా? రైతుల కష్టానికి, కూలీల సొంత సొమ్ముకి న్యాయం చేసే నైతిక బాధ్యత కూడా ఈ ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలకు లేదా? పిల్లలు నేరుగా భూమిపై కూర్చొని, నెత్తిపై నిప్పుల వానను భరిస్తూ చదువుకోవాల్సిన స్థితి ఎందుకు? విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ఈ ఘోరానికి బాధ్యులెవరూ? తగిన భవనాల్లేక, కనీస మౌలిక వసతుల్లేక మానవ హక్కులను కాలరాస్తున్న ఈ పాఠశాలలపై ప్రభుత్వం వెంటనే దృష్టి పెట్టకపోతే, రాబోయే రోజుల్లో ఈ ఉదాసీనత మరింత ఘోరమైన పరిణామాలకు దారి తీసే ప్రమాదం ఉంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి విద్యార్థులకు కనీస భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలి. లేదంటే, ఈ విద్యా విధానం పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపించడమే కాకుండా వారి భవిష్యత్తును కూడా సంక్షోభంలోకి నెట్టివేస్తుంది.

# మహిళలు స్వీయ రక్షణ కలిగి ఉండాలి

## - ఎస్సై జగన్మోహన్



విద్యార్థినీలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై జగన్మోహన్

**బండి ఆత్మకూరు, మార్చి 01, (రిపబ్లిక్ న్యూస్):-** మహిళలు తప్పనిసరిగా స్వీయ రక్షణ కలిగి ఉండాలని ఎస్సై జగన్మోహన్ సూచించారు. మార్చి 8న జరగనున్న మహిళా దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం వారం రోజులపాటు నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ నిర్వహించారు. స్థానిక జ్యోతి హై స్కూల్లోని విద్యార్థినిలకు స్టేషన్లో రికార్డుల నిర్వహణ, పోలీసుల విధులు,మహిళా చట్టాలు, చిన్నారులు,బాలికలపై అసభ్యంగా ప్రవర్తించడం వంటి పలు కీలక అంశాలపై వారికి పోలీసులు అవగాహన కల్పించారు. మహిళలు తమను తాము రక్షించుకోవడం కోసం స్వీయ రక్షణ నైపుణ్యాలు కలిగి ఉండాలన్నారు. అలాగే ప్రస్తుతం మనం టెక్నాలజీ యుగంలో ఉన్నామని కానీ ఈ యుగంలో స్మార్ట్ ఫోన్, మొబైల్ ఫోన్ ల అవసరంతో పాటు వాటిని అనవసరమైన విషయాలకు వినియోగించడం వల్ల అనర్థాలు లేకపోలేదని ఆయన విద్యార్థినిలకు సూచించారు. వీటివల్ల సైబర్ నేరాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని దీన్ని దృష్టిలో పెట్టుకొని మొబైల్స్ లో అనుమతులు లేని మొబైల్ యాప్స్ ,లింకులు ఓపెన్ చేయవద్దని కోరారు.

# మహానందీశ్వరుని దర్శించుకున్న టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్.




**నంద్యాల మార్చి 01 (రిపబ్లిక్ న్యూస్):** టిడిపి రాష్ట్ర యువనాయకులు ఎన్ఎండి ఫయాజ్ శనివారం ప్రముఖ శైవక్షేత్రం మహానంది లో కొలువైన కామేశ్వరీ సమేత మహానందీశ్వరుడిని దర్శించుకున్నారు. ఈసందర్భంగాదేవస్థానం ముఖమండపం వద్ద ఆలయ కమిటీ వారు వేదపండితులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఎన్ఎండి ఫయాజ్ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం వేదపండితులు వేదఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు ఫయాజ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు మిట్నాల రాజేశ్వర రెడ్డి , అశోక్ , ఖలీల్ , ప్రసాద్ , ఆర్యవైశ్య సంఘం నాయకులు గంగిశెట్టి రాజేష్ , బుగ్గ రాముడు, సుధాకర్ , అంకాల్ మరియు ఆలయ కమిటీ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ ఫర్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో నేత్రదానం.

-అనారోగ్యంతో వెంకటేశ్వర్లు అనే వ్యక్తి మృతి.
-ఇద్దరి జీవితాలకు వెలుగులు నింపిన వెంకటేశ్వర్లు.
-మృతుడి కళ్ళను నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులు.




**నంద్యాల మార్చి 01 (రిపబ్లిక్ న్యూస్):** 1:నంద్యాల పట్టణం స్టేట్ బ్యాంక్ కాలనీకి చెందిన వెంకటేశ్వర్లు ( 74 ) అనారోగ్యంతో శుక్రవారం అర్ధరాత్రి తన నివాసంలో గుండెపోటుతో మృతి చెందారు. పట్టణంలోని ఓ ప్రైవేట్ కంపెనీలో అకౌంటెంట్గా పని చేస్తున్న వెంకటేశ్వర్లు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వెంకటేశ్వర్లు శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందడంతో మృతుడి కళ్ళను నేత్రదానం చేసేందుకు కుటుంబ సభ్యులైన భార్య పద్మావతి, కుమార్తెలు లక్ష్మీ కుమారి, సుమలత,మంజు శ్రీ,మహేశ్వరి కర్ణ ముందుకు వచ్చారు. నంద్యాలలోని ఫ్రెండ్స్ ఫర్ సేవా సొసైటీ ప్రతినిధులు బాపూజీ నాయక్, కిషోర్ లను సంప్రదించారు. వారు వెంటనే కర్నూలులోని ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థకు విషయం చెప్పడంతో మెడికల్ టెక్నీషియన్స్ నంద్యాలకు చేరుకొని నంద్యాలలోని రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ దస్తగిరి సమక్షంలో రెండు కళ్ళను సేకరించి హైదరాబాదులోని ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ కు తరలించారు. రెండు కళ్ళను దానం చేసి రెండు జీవితాలకు వెలుగులు నింపాలనే ఆలోచన చేసిన మృతుడి కుటుంబసభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఫర్ సేవా సొసైటీ డైరెక్టర్ ప్రదీప్,చైర్మన్ విష్ణు గాయత్రి,ఫౌండర్ ఫణీంద్ర సహకారం అందించారు.

# ఇంటర్ పరీక్షలు జాగ్రత్తగా వ్రాయండి.

## - ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల మార్చి 01 (రిపబ్లిక్ న్యూస్):**
నంద్యాల జిల్లా వెలుగోడు గ్రామంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ విద్యార్థులతో ఫోన్ ద్వారా ముచ్చటించి ఇంటర్మీడియట్ పరీక్షలు జాగ్రత్తగా వ్రాయాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. శనివారం వెలుగోడు గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ నందు చదువుతున్న మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలకు హాజరు కావడంతో పరీక్షను ఎలా రాశారు ఎలా చదువుతున్నారు అనే వివరాలను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విద్యార్థినులతో ఫోన్లో సంభాషించి అడిగి తెలుసుకున్నారు. పరీక్షల సమయము నందు ఎలాంటి భయాందోళనలు చెందకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరు కావాలని పరీక్షలు ఎలా రాయాలి ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి అని విద్యార్థులకు సూచనలను ఇచ్చారు. విద్యార్థులు పరీక్షలను ప్రశాంతంగా 100% ఉత్తీర్ణత సాధిస్తామని నంద్యాల ఎంపీ డాక్టర్ శబరికి విద్యార్థులు చెప్పారు. అందుకు వారు సంతోషించి మీకు ఎలాంటి సహాయం కావాలన్న నేను ముందు ఉండి మీకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇవ్వడం, పరీక్షల గురించి వివరాలు తెలుసుకున్నందుకు వెలుగోడు మండల విద్యాశాఖ అధికారులు నంద్యాల ఎంపీ శబరి కి ధన్యవాదములు తెలిపారు.

# శత్రువులపై విరుచుకు పడుతున్న 'కన్నప్ప'...




మంచు విష్ణు కథానాయకుడిగా 'కన్నప్ప' సినిమా రూపొందింది. సొంత బ్యానర్ పై ఆయన నిర్మించిన ఈ సినిమా, ఏప్రిల్ 25వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మహా శివభక్తుడైన 'తిన్నడు' కథ ఇది. పరమశివుడికి తన రెండు కళ్లను సమర్పించడానికి సిద్ధపడిన 'కన్నప్ప' కథ ఇది. అలాంటి ఈ సినిమా నుంచి కొంతసేపటి క్రితం టీజర్ ను రిలీజ్ చేశారు. గిరిజన తెగలు... ఆ తెగలకు సంబంధించిన నాయకులు... వాళ్ల మధ్య పోరాటం... తిన్నడి పరాక్రమం... పరమశివుడి పట్ల తిన్నడికి గల నిరసన భావం... అంతటి నాస్తికుడు భక్తుడిగా ఎలా మారతాడు అంటూ సాక్షాత్తు పార్వతీదేవి... పరమశివుడి దగ్గర ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసిన సన్నివేశాలపై ఈ టీజర్ ను కట్ చేశారు. మంచు విష్ణు మొదలు ఈ సినిమాలో ప్రధానమైన పాత్రధారులందరినీ కవర్ చేస్తూ ఈ టీజర్ ను వదిలారు. అక్షయ్ కుమార్, మోహన్ బాబు, ప్రభాస్, శరత్ కుమార్, దేవరాజ్, ముఖేశ్ ఋషి, మోహన్ లాల్, కాజల్, మధుబాల ఇలా అందరూ ఈ టీజర్ లో కనిపించేలా చూసుకున్నారు. కృష్ణంరాజు 'భక్త కన్నప్ప' మూవీ ఆరంభంలో తిన్నడు నాస్తికుడిగా, కండబలం చూసుకుని మురిసిపోయేవాడిలా మాత్రమే కనిపిస్తాడు. కానీ 'కన్నప్ప'లో తిన్నడిని ఒక మహావీరుడిగా చూపించే ప్రయత్నం చేసినట్టుగా టీజర్ ను బట్టి అర్థమవుతోంది.

# సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించబోతున్న నటి రంభ

అచ్చ తెలుగు అమ్మాయి రంభ 90వ దశకంలో టాలీవుడ్ ను షేక్ చేసింది. అందంతో పాటు తన నటనతో అభిమానులను మైమరపించింది. అగ్ర హీరోలందరి సరసన నటించింది. తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా స్టార్ హీరోయిన్ గా వెలుగు వెలిగింది. బాలీవుడ్ లో సైతం మెరిసింది. ఆ తర్వాత పెళ్లి చేసుకుని లైఫ్ లో సెటిల్ అయిపోయింది. సినీ పరిశ్రమకు రంభ దూరమైనా ప్రేక్షకులు ఆమెను ఇప్పటికీ మర్చిపోలేదు. అప్పటితరం ప్రేక్షకులలో ఎంతో మందికి ఇప్పటికీ రంభ ఫేవరెట్ హీరోయిన్ అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. అలాంటి రంభ ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా రంభ మాట్లాడుతూ... సినిమా అనేది తన ఫస్ట్ లవ్ అని తెలిపింది. సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చేందుకు ఇది సరైన సమయంగా భావిస్తున్నానని చెప్పింది. ఒక నటిగా ఛాలెంజింగ్ రోల్స్ చేసేందుకు ఇది కరెక్ట్ టైమ్ అని తెలిపింది. పర్ఫామెన్స్ ఓరియెంటెడ్ క్యారెక్టర్లు చేస్తూ ప్రేక్షకులకు అర్థవంతమైన రీతిలో కనెక్ట్ కావాలనుకుంటున్నానని చెప్పింది.



# కన్నప్పలో ప్రభాస్ లుక్ హైలైట్!



మంచు విష్ణు హీరోగా ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో వస్తున్న చిత్రం కన్నప్ప. ఈ సినిమా కొత్త టీజర్‌ను తాజాగా మేకర్స్ విడుదల చేశారు. 84 సెకన్ల నిడివితో విడుదలైన ఈ టీజర్‌లో విష్ణు అద్భుతమైన నటనతో పాటు విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్, ఆర్‌ఆర్, ఆఖరిలో ప్రభాస్ లుక్ హైలైట్ అని చెప్పాలి. కాగా, ఇప్పటికే విడుదలైన శివ శివ శంకరా పాటకు పాజిటివ్ స్పందన వచ్చిన విషయం తెలిసిందే. ఈ చిత్రంలో వివిధ సినీ ఇండస్ట్రీలకు చెందిన ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఈ మూవీ ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో ఇప్పటికే చిత్రం యూనిట్ ముమ్మరంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

# మూడవ చిత్రమే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో!




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా ప్రశాంత్ వర్మ ఓ భారీ చిత్రానికి సన్నాహాలు చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే స్టోరీ లాక్ అయింది. ఇద్దరు సరికొత్త కాన్సెప్ట్ తో రాబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రశాంత్ వర్మ ఓవైపు జై హనుమాన్ షూట్ లో బిజీగా ఉంటూనే ఖాళీ సమయంలో ప్రభాస్ సినిమాకి సంబంధించిన పనుల్లోనూ నిమగ్నమవుతున్నాడు. ఇప్పటికే పాక్షికంగా ప్రీ ప్రొడక్షన్ వర్క్ కూడా జరుగుతోంది. . దీనిలో భాగంగా హీరోయిన్ ఎంపిక పై మేకర్స్ దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ప్రభాస్ కి జోడీగా ముంబై బ్యూటీ భాగ్య శ్రీ బోర్సేను పరిశీలిస్తున్నట్లు తెలిసింది. తాజాగా భాగ్య శ్రీ బోర్సేపై లుక్ టెస్ట్ కూడా చేసారుట. అయితే డార్లింగ్ సరసన బోర్సే బ్యూటీ ఫిట్ అయిందా? లేదా? అన్నది ఇంకా కన్ఫర్మేషన్ రాలేదు. ఎంపికైతే మాత్రం అమ్మడు దశ తిరిగినట్లే. కెరీర్ ఆరంభంలోనే పాన్ ఇండియా స్టార్ సరసన నటించే ఛాన్స్ అంటే చిన్న విషయమా? మిస్టర్ బచ్చన్ సినిమాతో భాగ్య శ్రీ బోర్సే టాలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. కానీ తొలి సినిమా నిరాశనే మిగిల్చింది. నటిగా మాత్రం మంచి మార్కులు వేయించుకుంది. భార్య పెర్ఫార్మెన్స్ కి తొలి సినిమాతోనే అభిమానులు ఏర్పడ్డారు. అమ్మడి అభినయానికి మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ప్రస్తుతం విజయ్ దేవరకొండ సరసన కింగ్ డమ్ లో నటిస్తోంది. ఇది పాన్ ఇండియా ప్రాజెక్ట్ . సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. మూడవ చిత్రంగా ప్రభాస్ సినిమాలో ఛాన్స్ ఒకే అయితే అదృష్ట వంతురాలే. డార్లింగ్ సరసన నటించాలని ఎంతో మంది భామలు ఎదురు చూస్తున్నారు. ఈ లిస్ట్ లో బాలీవుడ్ స్టార్ హీరోయిన్లు సైతం క్యూలో ఉన్నారు. వాళ్లందర్నీ పక్కనబెట్టి భాగ్య శ్రీని ఎంపిక చేస్తున్నారంటే ప్రతిభతో పాటు లక్కీ గాళ్ అయితేనే సాధ్యమవుతుంది. భాగ్య శ్రీ యారియాన్ 2 తో బాలీవుడ్ లో ఇప్పటికే ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

# సంతాన ప్రాప్తిరస్తు: 'జాక్ రెడ్డి'గా తరుణ్ భాస్కర్

విక్రాంత్, చాందిని చౌదరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'సంతాన ప్రాప్తిరస్తు' సినిమా మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, అభినవ్ గోమటం, జీవన్ కుమార్, మురళీధర్ గౌడ్, శ్రీలక్ష్మి, హర్ష వర్ధన్, బిందు చంద్రమౌళి, సత్య కృష్ణ, తాగుబోతు రమేష్, అభయ్ బేతిగంటి, కిరీటి, అనిల్ గీలా, సద్దాం తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. విభిన్నమైన కథాంశంతో రూపొందుతున్న ఈ సినిమాపై మంచి ఆసక్తి నెలకొంది. ఈ సినిమా నుంచి ఇప్పటికే వెన్నెల కిషోర్, అభినవ్ గోమటం, జీవన్ కుమార్ క్యారెక్టర్ పోస్టర్లు విడుదల కాగా, తాజాగా మరో ఇంట్రెస్టింగ్ రోల్ రివీల్ చేశారు. పెళ్లి చూపులు, ఈ నగరానికి ఏమైంది వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న నేషనల్ అవార్డ్ విన్నింగ్ దర్శకుడు, నటుడు తరుణ్ భాస్కర్ ఈ చిత్రంలో 'జాక్ రెడ్డి' అనే కీలక పాత్రలో కనిపించబోతున్నారు. తన సూపర్బ్ టైమింగ్, విభిన్నమైన హాస్యంతో ప్రేక్షకులను అలరించే తరుణ్, ఈ సినిమాకు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారని అంటున్నారు.ఇప్పటి వరకు రిలీజ్ చేసిన క్యారెక్టర్ పోస్టర్లు సినిమాపై మంచి క్యూరియాసిటీ పెంచాయి. తాజాగా విడుదలైన తరుణ్ భాస్కర్ లుక్ పోస్టర్ సినిమాకు అంచనాలను మరింత పెంచింది. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రాజా వంటి చిత్రాలకు రచయితగా పనిచేసిన షేక్ దావూద్ జీ ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. కామెడీ, ఎమోషన్స్ మిక్స్ చేసిన ఈ కథలో దంపతులు ఎదుర్కొనే పలు సమస్యలను ఆసక్తికరంగా చూపించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు సునీల్ కశ్యప్ సంగీతాన్ని అందిస్తున్నారు. మధుర ఎంటర్టైన్మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్లపై రూపొందుతున్న ఈ చిత్రానికి %ూదీజణ% చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకున్న సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. అంతేకాదు, ఇటీవలే అహా నా పెళ్లంట వెబ్‌సిరీస్‌కి దర్శకత్వం వహించిన ఆయన, తన మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను ఇందులోనూ చూపించనున్నారని టాక్.






# డ్రాగన్ హీరో లక్ ..!

కోలీవుడ్ యువ సంచలనం ప్రదీప్ రంగనాథ్. లవ్ టుడేతో హీరోగానే కాదు డైరెక్టర్ గా కూడా తన ప్రతిభ చాటుకున్న అతను రీసెంట్ గా డ్రాగన్ అదే తెలుగులో రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. తమిళ్ లోనే కాదు తెలుగులో కూడా ఈ సినిమా సూపర్ హిట్ అందుకుంది. కలెక్షన్స్ కూడా అదరగొట్టేస్తున్నాయని తెలుస్తుంది. ఐతే డ్రాగన్ హీరో టాలెంట్ గుర్తించిన మైత్రి మూవీ మేకర్స్ అతనితో సినిమా లాక్ చేసుకుంది. ఆ కారణంగానే డ్రాగన్ ని తెలుగులో రిలీజ్ చేశారు. ప్రదీప్ రంగనాథ్ ప్రస్తుతం తమిళంలో విఘ్నేష్ శివన్ డైరెక్షన్ లో ఎల్.ఐ.కె సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాలో ఉప్పెన హీరోయిన్ కృతి శెట్టి హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమాతో పాటు మైత్రి మేకర్స్ నిర్మిస్తున్న సినిమా కూడా సెట్స్ మీదకు వెళ్లినట్టు తెలుస్తుంది. ఈ సినిమాను కొత్త దర్శకుడు కీర్తీశ్వరన్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ సినిమా కూడా యూత్ ఫుల్ కథతో క్రేజీగా ఉండబోతుందని తెలుస్తుంది. రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ సినిమా చూసిన తెలుగు ఆడియన్స్ కూడా ప్రదీప్ టాలెంట్ కి ఫిదా అవుతున్నారు. యూత్ ఆడియన్స్ కు నచ్చే కథలతో ప్రదీప్ చేస్తున్న ప్రయత్నాలు సూపర్ సక్సెస్ అవుతున్నాయి. లవ్ టుడే తోనే తన సత్తా ఏంటో చూపించిన ప్రదీప్ రంగనాథ్ రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ తో మరోసారి అదరగొట్టేశాడు.



# రీ సర్వే లో లోపాలు లేకుండా సమగ్రంగా నిర్వహించాలి

## రీ సర్వే కు ముందుగా రైతులకు తప్పనిసరిగా నోటీసులు ఇవ్వాలి

## ఎమ్మిగనూరు మండలం కడిమెట్ల గ్రామములో రీ సర్వే ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు ప్రతినిధి మార్చి 01(రిపబ్లిక్ న్యూస్) పైలెట్ గ్రామాల్లో నిర్వహిస్తున్న రీ సర్వే లో లోపాలు లేకుండా సమగ్రంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సర్వే మరియు రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

రీసర్వే పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపికైన ఎమ్మిగనూరు మండలం కడిమెట్ల గ్రామంలో రీ సర్వే నిర్వహిస్తున్న సందర్భంగా శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కడిమెట్ల గ్రామ పొలాల్లో రీ సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో రీ సర్వే నిర్వహించేటప్పుడు ముందుగా రైతులకు నోటీసులు ఇచ్చి, తగిన సమయం ఇవ్వాలని, తదుపరి వారి సమక్షంలోనే భూములను సర్వే చేయాలని కలెక్టర్ సర్వే అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా రీ సర్వే పక్కాగా, పర్ఫెక్ట్ గా నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అక్కడే ఉన్న రైతులు గొల్ల కేశన్న, గొల్ల చెన్నయ్య ల తో కలెక్టర్ మాట్లాడారు.. రైతులతో మాట్లాడుతూ సర్వే చేయడానికి ముందే మీకు నోటీసులిచ్చారా? మీకు పాస్ పుస్తకాలు ఉన్నాయా? రీ సర్వేలో మీకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా?



అని కలెక్టర్ ఆరా తీశారు.. అనంతరం అధికారులతో మాట్లాడుతూ సర్వే చేసేటపుడు భూమి విస్తీర్ణంలో ఏమైనా తేడాలు వచ్చాయా అని ఆరా తీశారు..ఫీల్డ్ స్టోన్స్ గురించి మండల సర్వేయర్ లు విలేజ్ సర్వేయర్ లకు క్షుణ్ణంగా వివరించి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. రోవర్ ద్వారా భూమిని కొలిచే తీరును కలెక్టర్ పరిశీలించారు.. అనంతరం రికార్డులను పరిశీలించారు.. RSR, 1B, Old ROR%, అడంగల్, FMB%, 10 వన్ రికార్డులను పరిశీలించి, రికార్డుల నిర్వహణ ఎలా చేయాలి అని వివరించారు..రీ సర్వే కు సంబంధించిన రికార్డ్స్, సర్వే మ్యాప్ లను కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో





అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, సర్వే ఏడి ముని కన్నన్, తహసిల్దార్ శేష ఫణి, సర్వేయర్లు, వీఆర్వోలు,తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దిన వారోత్సవాలు ప్రారంభం

## జిల్లా ఇన్చార్జి ఎస్పీ ఆదేశాలతో జిల్లాలోని పోలీస్ స్టేషన్లో మహిళలు,విద్యార్థినిలకు ఓపెన్ హౌస్ నిర్వహణ

## మహిళలు, చిన్నారుల రక్షణ, వారి భద్రతే మా ప్రధాన ధ్యేయం





నంద్యాల క్రైం, మార్చి 1, (రిపబ్లిక్ న్యూస్): మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అంతర్జాతీయ మహిళా దిన వారోత్సవాలలో భాగంగా శనివారం జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో మహిళల భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా మెడికల్ క్యాంపు, ఓపెన్ హౌస్ ను సందర్శించిన మహిళలు, విద్యార్థినిలకు పోలీస్ అధికారులు పోలీస్ స్టేషన్ లో జరుగు విధులు, మహిళా సహాయ కేంద్రం పట్ల అవగాహన, పోలీసులు పనితీరు, వాడే పరికరాలు, పలు రికార్డుల నిర్వహణ తదితర విషయాలపై వివరించారు. నంద్యాల సబ్ డివిజన్ ఎస్.డి.పి.ఓ అడిషనల్ ఎస్పీ మంద జావళి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, ఐ సి డి ఎస్ ఇతర శాఖల వారు కలిసి మహిళల భద్రత, హక్కులు సాధికారతపై అవగాహన ర్యాలీ చేపట్టారు. మహిళా చట్టాలు, ఫోక్సో యాక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్



సామాజిక మాధ్యమాలు, సైబర్ క్రైమ్స్ పై తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బాలికలు తప్పనిసరిగా స్వీయ రక్షణ కలిగి ఉండాలని, ఎదుటివారి నుండి తమను తాము రక్షించుకోవడం నేర్చుకోవాలని తెలిపారు. స్వీయ రక్షణ నైపుణ్యాలు, దృఢంగా మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని, అదేవిధంగా సైబర్ భద్రత నియమాలు గురించి ప్రస్తుతం మనం టెక్నాలజీ యుగంలో ఉన్నామని,స్మార్ట్ మొబైల్స్ ఎక్కువగా వాడవద్దని, మొబైల్ ఫోన్స్ ఎక్కువగా వాడటం వలన సైబర్ క్రైమ్ లాంటి నేరాలు, జరగడానికి అవకాశం ఉందని, అనాథరైస్డ్ యాప్స్, మొబైల్స్ లో వచ్చే లింకులు సెలెక్ట్ చేయవద్దని తెలిపారు. బాలికలందరూ మంచిగా చదువుకొని సమాజానికి, దేశానికి, రాష్ట్రానికి ఉపయోగపడాలని తెలిపారు. పోలీస్ శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్లవేళలా పోలీస్ సిబ్బంది సహాయం, సహకారాలు ఉంటాయని పోలీస్ అధికారులు తెలియజేశారు. మహిళలు, చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్లైన్ నెంబర్లు చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్:181,పోలీస్ హెల్ప్ లైన్:100 / 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930, నంద్యాల పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నెంబర్ 9154878120, ల్యాండ్ నెంబరు 08514 225097 నెంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలియజేశారు.

# మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా కలిసి, స్వాగతం పలికిన...కర్నూల్ జిల్లా ఎస్పీ.





**కర్నూలు ప్రతినిధి మార్చి 01(రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు జిల్లా , మంత్రాలయం దేవస్థానం పర్యటనలో భాగంగా రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి,ఐటి,ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్స్,ఆర్టీజీ శాఖా మంత్రి వర్యులు నారా లోకేష్ శనివారం ఉదయం మంత్రాలయం చేరుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మంత్రివర్యులకు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారుద

# విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచాలి- కలెక్టర్



కర్నూలు ప్రతినిధి మార్చి 01(రిపబ్లిక్ న్యూస్)
ఓర్వకల్లు మిడుతూరు:: విద్యార్థులు ఆటల పోటీల్లోనూ విద్యలోనూ మంచి ప్రతిభ కనబరచాలని నంద్యాల జిల్లా కలెక్టర్ జి రాజకుమారి విద్యార్థులకు సూచించారు. శనివారం నంద్యాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా పాణ్యం మోడల్ పాఠశాల విద్యార్థులు భారత్ సౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ బాల బాలికలు జిల్లా కలెక్టర్ కు మరియు జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ కు విద్యార్థులు వందనం చేశారు.పట్టణంలో మహిళా సాధికారత నినాదంతో ర్యాలీని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ తో పాణ్యం మోడల్ పాఠశాల విద్యార్థులు మరియు సిబ్బంది కలసి పట్టణంలో స్లొగన్స్ చెబుతూ ర్యాలీ చేపట్టారు.ఆడబిడ్డలను రక్షించండి,మహిళా సాధికారత అనే సందేశాన్ని ప్రచారం చేసిన విద్యార్థులను జిల్లా అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.ఈ కార్యక్రమంలోమోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ వి దినేష్ బాబు,కే భారతి,అంగన్ వాడీ కార్యకర్తలు సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# మెగాస్టార్ చిరంజీవికి బ్రిటన్ పౌరసత్వం అంటూ వార్తలు...

## ఆ వార్తల్లో నిజం లేదని స్పష్టీకరణ

## మీడియా సంస్థలు నిజ నిర్ధారణ చేసుకోవాలని విజ్ఞప్తి



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవికి బ్రిటన్ ప్రభుత్వం గౌరవం పౌరసత్వం ఇస్తోందంటూ వార్తలు వచ్చాయి. త్వరలోనే ఆయన యూకే పౌరసత్వం స్వీకరించబోతున్నారని ఆయా కథనాల్లో పేర్కొన్నారు. దీనిపై చిరంజీవి పీఆర్ టీమ్ స్పందించింది. చిరంజీవి గారు బ్రిటన్ దేశపు గౌరవ పౌరసత్వం అందుకోబోతున్నారంటూ వస్తున్న కథనాల్లో నిజం లేదని స్పష్టం చేసింది. ఇటువంటినిరాధార వార్తలు ప్రచురించేటప్పుడు మీడియా సంస్థలు ఓసారి నిర్ధారణ చేసుకోవాలని విజ్ఞప్తి చేసింది.మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వశిష్ట దర్శకత్వంలో విశ్వంభర చిత్రంలో నటిస్తున్నారు. యువ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలోనూ నటించేందుకు చిరంజీవి ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

# మహా పూర్ణాహుతితో ముగిసిన మహానందీశ్వరుడి బ్రహ్మోత్సవాలు

## - భక్తిశ్రద్ధలతో త్రిశూల స్నానం - రమణీయంగా మహానందీశ్వరుడికి తెప్పోత్సవం

మహానంది, మార్చి 1, (రిపబ్లిక్ న్యూస్): మహానందిలో ఆరు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగిన మహానందీశ్వరుడి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు శనివారం మహా పూర్ణాహుతితో ముగిశాయి. ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు రవిశంకర అవధాని, నాగేశ్వరశర్మ, తదితర రుత్వికుల బృందం స్థానిక యాగశాలలో మహా పూర్ణాహుతి పూజలను శాస్త్రోక్తంగా చేపట్టారు. యాగఫల సమర్పణ, మహానందీశుడి దంపతులకు కంకణ విసర్జన, చండీశ్వరుడు, త్రిశూలుడికి త్రిశూల స్నానం పూజలను స్థానిక రుద్రగుండం కోనేరులో వైభవంగా చేపట్టారు. పెళ్లి పెద్దలైన శ్రీ పార్వతీ సమేత బ్రహ్మనందీశ్వరస్వామి వారి దంపతులతో పాటు మహానందీశ్వరుడి దంపతులను ప్రదక్షిణ గావించి తిరిగి అలంకార మండపానికి చేర్చారు. మహానందీశుడి బ్రహ్మోత్సవాల సందర్భంగా ధ్వజారోహణం చేసిన నంది పతాకాన్ని అవరోహణం చేశారు. అనంతరం స్థానిక అలంకార మండపం వద్ద నాకబలి పూజలు జరిపారు. పూజా కార్యక్రమాల్లో ఏఈఓ ఎరమల మధు, ఆలయ సూపరింటెండెంట్లు అంబటి శశిధర్ రెడ్డి, దేవిక, టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీశైలం చిన్నా, మహానంది శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.









### రమణీయంగా తెప్పోత్సవం:

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరుడికి శనివారం రాత్రి రుద్రగుండం కోనేరులో తెప్పోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏడాది రథోత్సవం అనంతరం మరుసటి రోజు తెప్పోత్సవాన్ని వైభవంగా చేపడుతున్నారు. ముందుగా కోనేరులో అలంకరించిన తెప్పపైకి స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను చేర్చారు. అనంతరం మంగళవాయిద్యాలు, మేళతాళాల మధ్య తెప్పోత్సవాన్ని నిర్వహించారు. ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి, తెప్పోత్సవం దాతలు నంద్యాలకు



చెందిన ఏజీఎన్ జ్యువెలర్స్ అధినేత అవ్వారు గౌరీనాథ్, సరస్వతీ, అవ్వారు గౌతమ్, పవిత్ర దంపతులు, వేదపండితులు రవిశంకర అవధాని, పండితులు, అర్చకులు పాల్గొన్నారు.



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com